# వరంగల్ తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



9లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శుక్రవారం 24, జనవరి 2025 పేజీలు 12

# ధాన్యం డబ్బులు వచ్చేది ఎప్పుడు?

## రైతుల కష్టాలు తీరేది ఎన్నడు?

## నెల గడిచినా అందని ధాన్యం బోనస్



డోర్నకల్ జనవరి 23 (ప్రజాజ్యోతి).. రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మండి.. మద్దతు ధర పొందండి. మూడు రోజుల్లో డబ్బు మీ ఖాతాలో జమ చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల చెవులలో ఒకటే ఊదరగొట్టగా తీరా రైతులు ప్రభుత్వానికి తమ వరి ధాన్యాన్ని విక్రయించి బోనస్ డబ్బుల కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించింది. క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు అందడం లేదు. ధాన్యం కాంటా పెట్టి నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాలలో పైసలు జమ కావడం లేదు. కుటుంబ అవసరాలు, యాసంగి సాగు పెట్టుబడికి డబ్బులు లేక అన్నదాతలు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. తమ ధాన్యం డబ్బులు ఖాతాలో వేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంక్ అకౌంట్‌లో డబ్బు జమైందా? లేదా? అని తెలుసుకునేందుకు తరచు ఫోన్ మెసేజులు, ఏటీఎంలో బ్యాలెన్స్ చెక్ చేసుకుంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధరతో కలిపి ఇస్తామన్న రూ.500 బోనస్ ధాన్యం విక్రయించి నెల రోజులైనా రైతుల ఖాతాల్లో జమకావడం లేదు. గత వానాకాలం సీజన్ లో దొడ్డు ధాన్యానికి మార్కెట్‌లో ప్రభుత్వ మద్దతు ధర కన్నా క్వింటాకు రూ.మూడు, నాలుగు వందలు మాత్రమే తక్కువ ఉండటంతో ధాన్యం ఆరబెట్టి, తూర్పారపడితే ఆ మాత్రం ఖర్చు వస్తుందిలే, ఇబ్బందులు ఎందుకని చాలామంది రైతులు ప్రైవేటువ్యాపారులకే విక్రయించారు. కొందరు మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించినా కొందరు రైతులు మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. అయితే సన్న ధాన్యం విక్రయించి నెల రోజులు గడిచినా బోనస్ డబ్బులు మాత్రం కొందరికి రాలేదు. బోనస్ డబ్బుల కోసం రైతులు సింగిల్‌విండో, ఐకేపీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల గోషను గుర్తించి వారి ఖాతాలలో వరి ధాన్యం బోనస్ డబ్బులు వేయాలని రైతులు కోరుకుంటున్నారు.

శాయంపేట జనవరి 23 ప్రజా జ్యోతి :

## జిరాక్స్ సెంటర్ల వద్ద బారులు తీరిన జనాలు

11లో..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాల దరఖాస్తులు చేసుకోవడానికి ప్రజలు జిరాక్స్ సెంటర్ల వద్ద బారులు తీరుతున్నారు.

పాల్గొన్న మేయర్, ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్ ప్రావిణ్య, గ్రేటర్ కమిషనర్

10లో..

## 60వ డివిజన్ లో ప్రజా పాలన వార్డు సభ



# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే జి ఎస్ ఆర్**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 23** గణపురం మండలం లో కొండాపూర్, ధర్మారావుపేట, గ్రామాలల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ%d% వార్డు సభలల్లో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ అర్హులైన చిట్ట చివరి లబ్ధిదారుల వరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం రోజుకు పద్దెనిమిది గంటల పాటు శ్రమిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు గణపురం మండలం కొండాపూర్, ధర్మారావుపేట గ్రామాలల్లో జరిగిన వార్డు సభల్లో పాల్గొన్నారు. ప్రజాపాలన గ్రామ వార్డు సభలో జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టు లో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో



పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో సొంత స్థలం ఉన్న వారికి ఇస్తున్నట్లు తెలిపారు. తరువాతి దశలో భూమి లేని వారికి ఇస్తామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ పిఏసిఎస్ చైర్మన్ కుమార్ పాల్గొన్నారు.

# నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్

**మహాముత్తారం,జనవరి 23. ప్రజాజ్యోతి**



నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా కమలాసన్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, అంజన్ రావు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ వరంగల్ మరియు శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ భూపాలపల్లి వారి ఆదేశాల మేరకు మండలంలోని తాండలలో నాటు సారాయి తయారీ స్థావరాలపై గురువారం కాటారం ఎక్సైజ్ ఎస్ఐ కిష్టయ్య దాడులు నిర్వహించి 3 కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి 12 లీటర్ల నాటు సారాయి మరియు 40 కేజీల చక్కర మరియు 2 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. 900 లీటర్ల చక్కర పానకంను ధ్వంసం చేశారు.గ్రామాలలో నాటు సారాయి తయారు చేసినా కలిగి వున్నా రవాణా చేసిన, అమ్మిన చట్టం ప్రకారం కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారు. ఈదాడులలో హెడ్ కానిస్టేబుల్ రాంచందర్, కానిస్టేబుల్ వెంకట రాజు, కోటి పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలో రసాభాస






**లిస్ట్ లో పేర్లు లేవని అధికారులను నిలదీసిన గ్రామస్తులు**

**మంగపేట, జనవరి 22 (ప్రజా జ్యోతి ):** : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి క్షేత్రస్థాయిలో విచారణ జరపడానికి మంగపేట మండలం కమలాపురంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభ రసాభాసగా మారింది. కమలాపురం లో గురువారం గ్రామ సభ నిర్వహించగా అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల పేర్లు లిస్టులో రాకపోవడంతో అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు.ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెప్పి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్నులు వసూలు చేశారని, సర్వేకు వచ్చిన సమయంలో ఇంటి పన్నులు వసూలు చేయాల్సిన అవసరం ఏముందంటూ అధికారులు నిలదీశారు. ఎంపిక పారదర్శకంగా జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు. కమలాపురం గ్రామంలో పలువురు లబ్ధిదారులు గ్రామ సభలో ఉన్న అధికారులతో మాట్లాడుతుండగా వారు ఆ సమయంలో అక్కడి నుంచి వెళ్లిపోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలతో మాట్లాడే అంత ఓపిక అధికారులకు లేకపోతే గ్రామసభ ఎందుకు ఏర్పాటు చేశారని మీడియా ముందు వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసుల పహారాలో గ్రామసభలు

**ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం**



**వర్ధన్నపేట జనవరి 23 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్యపెడుతూ ఊక దంపుడు ఉపన్యాసాలతో కాలయాపన చేస్తూ కాలం వృధా చేస్తున్నారు అని అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమార స్వామి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలను ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేస్తామని చెప్పుతూ పోలీసుల పహారాలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. పంచాయతీ శాఖ మంత్రి సీతక్క గతంలో మాట్లాడుతూ... మా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారులను ప్రజా సమక్షంలో పారదర్శకంగా ఎన్నుకుంటామని అన్నారు. కానీ ప్రభుత్వం మాటతప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు. రెండు లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి కాలేదు , నిరుద్యోగ భృతి ఇంకా ఇవ్వలేదు, వానకాలం పసల్కు రైతుబంధు ఇంకా రాలేదు, పెన్షన్లు పెంచలేదు కొత్తవి ఇయ్యలేదు, మహిళలకు 2500 ఎక్కడ పోయినాయి. మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదు. చేతగాని ప్రభుత్వం అని తుల్ల కుమారస్వామి అన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చిన దగ్గర నుండి ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక ఇల్లు గానీ రేషన్ కార్డు గాని ఇచ్చిన దాఖలాలు లేవు అని ఎద్దేవా చేయడం జరిగింది. మీ ప్రభుత్వం వచ్చి సంవత్సరం నుండి ఎప్పటికప్పుడు దరఖాస్తులు తీసుకోవడం,తీసుకున్న దరఖాస్తులను చెట్లబుట్టలకు దాఖలాల్ చేయడం తప్ప ఒక్క లబ్దిదారులకు కూడా ఎలాంటి పథకం అందలేదని ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# బిజెపి సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం

**జయశంకర్ భూపాలపల్లి** జిల్లా ఘనపూర్ మండలం దుబ్బపల్లి గ్రామం లో రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి గారి మరియు జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి గారి పిలుపుమేరకు "సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు నవీన్ రావు గారు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న గౌరవనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థల అభివృద్ధిలో పటు పేదలు, అణగారిన వర్గాల,సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు రాజ్యాంగ వర్తమానానికి మరియు భవిష్యత్ కు మార్గదర్శి నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించడమే అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి భారతరత్న అవార్డు ఇవ్వలేకపోవడం దురదృష్టకరం అని అటల్ బిహారీ వాజ్పాయ్ గారి నేతృత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగింది అని తెలియచేశారు. పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో భారత రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా 75 సవరణలు చేయడం జరిగింది కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం భారత రాజ్యాంగంలో భారతదేశ అభివృద్ధికై ఎనిమిది మాత్రమే సవరణలు చేయడం జరిగింది. అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిశెట్టి పున్నం చందర్ బూత్ అధ్యక్షులు గాజుల జశ్వంత్, వంశీ, నరేందర్, రాజశేఖర్,రేగళ్ల సిద్దు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఐనవోలు క్రీడాకారుడు మాధవ వర్ధన్

**ఐనవోలు జనవరి 23 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లాలోని ఓసిటీ ఇండోర్ స్టేడియం లో 29 నవంబర్2024 వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అండర్ 14 ఇయర్స్ బాలబాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సాఫ్ట్ బాల్‌పోటీలు జరిగాయి. దాదాపుగా 200 ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో లోని ఎం. జె. పి. ఐనవోలు పాఠశాల నుండి ఐదుగురు క్రీడాకారులు పాల్గొన్నారు. అందులోహామాధవ వర్ధన్ ఉత్తమ ప్రతిభ కనబరిచిహెమ్మిడి వరంగల్ జిల్లా జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. ఈ నెల29,30,31వ తేదీలలో మెదక్ జిల్లా లోని తుప్రాన్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. దీనికి గాను పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత క్రీడాకారుణ్ణి అభినందిస్తూ పాఠశాల కి జిల్లా కి మంచి పేరు తేవాలని తెలిపారు . ఉపాధ్యాయ బృందం క్రీడాకారుణ్ణి, వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ని అభినందించారు.



# జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో జిల్లా వైద్యాధికారి ఆకస్మికతనిఖీ

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 23.**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు.గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, దేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రులలోని అల్ట్రా సౌండ్ మెషిన్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ, ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని అనుమతి పత్రాలను, వార్డులలో మరియు పేషెంట్స్ కి అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆసుపత్రులలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆసుపత్రులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, బయో మెడికల్ వేస్ట్ రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఫైర్ పత్రాలను తనిఖీ చేశారు.ప్రైవేట్ ఆసుపత్రులలో చార్జిలిస్టు, టెస్టుల వివరాలు తెలిపే విధంగా బోర్డులు తెలుగులో ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ల



పేర్లు, స్టాఫ్ వివరాలు డిస్ప్లే చేసి ఉంచాలని తెలియజేశారు, అర్హత అలిగిగిన సిబ్బందిని మాత్రమే ఆసుపత్రులలో నియమించాలని సూచించారు. యోధ హాస్పిటల్ లో అల్ట్రాసౌండ్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఆన్లైన్లో విధిగా అప్లోడ్ చేస్తున్నారా లేదా చూశారు రికార్డ్ ను పరిశీలించి,సిజేరిన్ ఆపరేషన్ల ను తగ్గించి సాధారణ కాన్పులు చేయాలని సూచించారు. ప్రతి నెల విధిగా ఫామ్ ఎఫ్ మరియు సి సెక్షన్ ఆడిట్ ఫామ్ ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో పిఓ ఎంసి హెచ్ డాక్టర్ శ్రీదేవి డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందాలి



**పాలకుర్తి జనవరి 23 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందించాలని తహసిల్దార్ .శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని పాలకుర్తి, గూడూరు, గోపాలపురం , విష్ణుపురం,గుడికుంట తండా, ముత్తారం, శాతాపురం, వావిలాల, చీమలబాయి తండా గ్రామ పంచాయతీ కార్యాలయాల లో గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల అందించడానికి ప్రజా పాలన గ్రామ సభను ప్రత్యేక అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాములు, డిప్యూటీ తహసిల్దార్ వేణుకుమార్, ఆర్ డబ్ల్యూఎస్ డి ఈఈహెచ్సంధ్య, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈహెచ్ఎన్.ప్రశాంతి, ఆర్.శరత్ చంద్ర,ఎం పి ఓ రవీందర్ లు పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు దరఖాస్తులను పరిశీలనకు సమావేశాలకు ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలోఏఈ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్ ,లింగారెడ్డి, ఆర్ ఐ రాకేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రజలు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ సభను అడ్డుకోవడం బి ఆర్ ఎస్ నాయకుల అవివేకం

**పాలకుర్తి జనవరి 23 ( ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే చేపడుతున్న గ్రామ సభను అడ్డుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నం చేయడం అవివేకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిసిసి మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి పట్టణ కమిటీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య మండల కార్యదర్శి భార్గవ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించేందుకు ఏర్పాటు చేసిన గ్రామ సభలను బిఆర్ఎస్ బిజెపి సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ నాయకులు ఆ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరనీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి సంక్షేమ పథకాలు అందక కనీసం రేషన్ కార్డు కూడా లేకుండా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రజా పాలన ద్వారా రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ



భరోసా రైతు భరోసా పథకాలను ప్రతి ఒక్కరికి అందించేందుకు సభలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.గత ప్రభుత్వం చేసిన అప్పుల కుప్ప ఈరోజు రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందన్నారు.. అయినా కూడా ఇచ్చిన మాట కోసం ప్రజా క్షేమమే లక్ష్యంగా ప్రతి పథకాన్ని అమలు చేయడం కొరకు అతి త్వరలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ముందడుగు వేస్తుంది. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కావాలనే కార్యకర్తల చేత సభలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మారం శ్రీనివాస్ పన్నీరు వెంకన్న ఎండి సలీం ఆకుల నాగరాజు గుడ్ల వెంకన్న సలేంద్ర శ్రీనివాస్ పెనుగొండ రమేష్ మామిండ్ల యాకయ్య కొంగరి రాములు వెంకటేశ్వర్లు సోమమల్లయ్య శ్రీధర్ ఎల్లేష్ కుమార్ అంగిడి ఎల్లయ్య కుమార్ సంపత్ తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం

**– ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు**

**వాజేడు, జనవరి 23, (ప్రజాజ్యోతి:** ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం అని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. జనవరి 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే స్థానిక సంస్థల్లో ఎన్నికలు జరిగే విధానాన్ని తెలిపేందుకు (విద్యార్థుల చేత మాక్ పోలింగ్) నిర్వహించే కార్యక్రమంలో ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు గురువారం పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం అని, దేశంలో ప్రజా ప్రతినిధులను ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారని, ఎన్నిక విధానం మాత్రం పరిధిని బట్టి మారుతుందని, మూడు రోజులు జరిగే ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంలో నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ ఉపసంహరణ, ఎన్నికలు, ఎన్నికల ఫలితాలు అనే అంచెలుగా జరుగుతుందని విద్యార్థులకు తెలియజేసి పాఠశాలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. విద్యార్థులు మాక్ పోలింగ్ లో పాల్గొని భవిష్యత్తులో సమాజం మెచ్చే ప్రజా ప్రతినిధులుగా మారాలని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలలో ఉన్న అంశాలను అనుభవపూర్వకంగా తెలియపరుస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు పొరిక స్వరూప్ సింగ్, ఉపాధ్యాయులు మల్లయ్య, ఆనంద్, రవి, శ్రీకాంత్, కుమార్ బాబు, ప్రభాకర్, రాజేష్, వశ్య, అమ్మాజీ రాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్వర్యంలోప్రభుత్వానికి డిపార్ట్మెంట్‌కు శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు

**టీవీ ఏసి జేఏసీ నాయకులు**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 23:** గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ కెటిపిపి జెఎసి చైర్మన్ కన్వీనర్ ల ఆధ్వర్యంలో నాలుగవ రోజు విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ -58 జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రఘోత్తం రాష్ట్ర నాయకులు పుట్టపాక కిరణ్ పొనగంటి శ్రీపాల్ రావు బుర్ర కుమారస్వామి రిజినల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు లింగంపల్లి రాజేశ్వరరావు తోట మల్లిక్ కమిటీ సభ్యులు హాజరై తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 23000 మంది ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ అనే న్యాయమైన కోరిక వెంటనే అమలు చేయాలని కోరారు ప్రభుత్వానికి డిపార్మెంటుకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు సంస్థలో పనికి బంగం కలగకుండా సంస్థకు నష్టం వాటిల్లకుండా రిలేనిరాహార దీక్షలు చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు సంఘీభావం తెలిపేందుకు రావడం జరిగింది విద్యుత్ శాఖ లో ఆర్టిజన్ కార్మికులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని వివిధ రకాల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ అనేది న్యాయమైన కోరిక వెంటనే నెరవేరుస్తారని ఆశిస్తూ ఒకే సంస్థ ఒకే సర్వీస్ రూల్స్ ఉండాలని వేరుగా సర్వీస్ రూల్స్ ఉండడం వలన ఆర్టిజన్ కార్మికులకు పదవి విరమణ సమయం లో ఎలాంటి బెనిఫిట్స్ గ్రాట్యుటీ లేకుండా ఖాళీ చేతులతో పదవీవిరమణ అవుతున్నారు కావున తక్షణమే తెలంగాణ ప్రభుత్వం, విద్యుత్ శాఖ యాజమాన్యాలు వీరి న్యాయమైన డిమాండ్ కన్వర్షన్ ఎ.పి.ఎస్.ఇ.బి.సర్వీస్ రూల్స్ తో ఉన్నటువంటి కన్వర్షన్ ఇవ్వాలని ఆర్టిజన్ కార్మికుల విద్యార్హతలను బట్టి పూర్తి స్థాయి ఉద్యోగులుగా ఒకే సంస్థ ఒకే సర్వీస్ రూల్స్ గా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు సిబిటియు జెన్ కో సెక్రటరీ చిలువేరు మల్లయ్య, రిజినల్ అధ్యక్షులు ఇనుగాల కుమార్ రిజినల్ జెఎసి కోశాధికారి మణి కుమార్ దీక్ష లో కూర్చున్న వారు అల్లం ఓదెలు ఒనపాకల సంపత్ మణి కుమార్ రాజిరెడ్డి శంకర్ సల్లాఉద్దిన్, రవి, ఓదెలు రాజు సుధాకర్ ప్రవీణ్ నెల్సన్ సుదర్శన్ రవిందర్, రాజయ్య కర్నాకర్ సమ్మయ్య శ్రీనివాస్ కొమురయ్య రాజేశ్వర్ సతీష్ ల తో పాటు కెటిపిపి లోని వందలాది ఆర్టిజన్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఇనుగుర్తి గ్రామసభలో పొలిటికల్ వార్

**– రసవత్తరంగా గ్రామ సభ**

**– ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధి హామీ షరతును ఎత్తివేయాలని బిఆర్ఎస్,సిపిఐ(ఎం) నాయకుల డిమాండ్**

**– ప్రజాపాలనలో ప్రతి పేదవారికి న్యాయం జరుతుందన్న కాంగ్రెస్ నాయకులు**

**ఇనుగుర్తి జనవరి 23 (ప్రజా జ్యోతి):**



ప్రజాపాలనలో భాగంగా మండలంలోని చిన్న నాగారం,చీన్యతండ,ఇనుగుర్తి గ్రామాలలో గురువారం గ్రామ సభలను నిర్వహించారు.కాగా ఇనుగుర్తి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన గ్రామ సభ రసవత్తరంగా మారింది.గ్రామ సభ ప్రారంభం కాకముందే కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు పొలిటికల్ వార్ పెట్టుకున్నారు.అంతేకాకుండ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కేవలం ఉపాధి హామీ పథకంలో 20రోజులు పనిచేసిన వారికే కాకుండా భూమి లేని నిరుపేదలకు కూడా వర్తించేలా చూడాలని బిఆర్ఎస్,సిపిఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు.అంతే కాకుండా అర్హుల జాబితాను చదవకుండా దరఖాస్తు చేసిన ప్రతివ్యక్తి పేరు చదువుతు లబ్దిదారుల జాబితాను గోప్యంగా ఉంచారని ఆరోపించారు.జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవచ్చుని ఇది నిరంతర కొనసాగే ప్రక్రియ ఆందోళన చెందనవవసరం లేదని అధికారులు తెలిపారు.ఇక కాంగ్రెస్,బిఆర్ఎస్ ఇరువర్గాలను పోలిసులు నచ్చజేప్పి గ్రామ సభను ముగించారు లబ్దిదారుల జాబితాను గ్రామ సభలో వివరించాలి బొబ్బిలి మహేందర్ రెడ్డి.బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాను గ్రామ సభలో చదవకుండా గోప్యంగా ఉంచారు.రేషన్ కార్డులు 2000కు పైగా దరఖాస్తులు చేసుకుంటే కేవలం 70మంది పేర్లే చదివారు.అధికార పార్టీ నాయకుల ఒత్తిడి వల్ల అధికారులు లబ్దిదారుల జాబితాను వివరించలేదు.తిరిగి గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హుల జాబితాను వివరించాలి ప్రజాపాలనలో ప్రతి పేదవారికి పథకాలు చేరవేస్తాం చిన్నాల కట్టయ్య.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని,గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు ఒక్కటి మంజూరు చేయని బిఆర్ఎస్ నాయకులు రాజకీయ పబ్బం కోసం విమర్శలు చేయడం తగదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కేవలం బిఆర్ఎస్ నాయకులకే దళిత బందు మంజూరు చేసుకున్న నాయకులు ఒక సారి ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు.మా కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం.

# కళాకారుని కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

**పర్వతగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ ,భాష సాంస్కృతిక శాఖ,దేవాదాయశాఖ, చలనచిత్ర ప్రముఖ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ప్రభుత్వ ఆమోదిత చిందు యక్షగానం కళాకారుడు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన గడ్డం సైదులు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతుండగా వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు , విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు గురువారం పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రామాయణ, మహాభారతం వంటి యక్షగాన ప్రదర్శనలతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అయిన బాల్యవివాహాలు,మూఢనమ్మకాలు పై చైతన్య సదస్సు,ఆశ(ఎయిడ్స్),రైతు సంక్షేమం, ఆపరేషన్ డెంగ్యూ–దోమల నివారణ,కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, జల సంరక్షణ, మన ఊరు–మన చెరువు సంక్షేమ కార్యక్రమాలు పై తెలంగాణా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ,తెలంగాణా రాష్ట్ర– భాష సాంస్కృతిక శాఖ మరియు దేవాదాయశాఖ చలనచిత్ర–(వర్షం,సమ్మక్క సారక్క, అదివిష్ణు) ఆకాశవాణి, దూరదర్శన్,ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన బృందంగా 4 దశాబ్దాలుగా అనేక ప్రదర్శనలు గడ్డం సైదులు చేశారు. అయినప్పటికీ గత పది సంవత్సరాల్లో తెలంగాణ ప్రభుత్వంలో ఏ ఒక్కరోజు గుర్తింపు ఇచ్చింది లేదు, ప్రస్తుత పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అలాగే జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందే అవార్డును అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయిస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొనికి కొమురయ్య,వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు కత్తుల శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ కత్తుల శ్రీశైలం, ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**టేకుమట్ల జనవరి 23 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని పోలీస్ స్టేషన్ లో నూతన ఎసై గా బాధ్యతలు చేపట్టిన ఎసై దాసరి సుధాకర్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచం అందజేసి శాలువాతో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ,అక్కల రాజయ్యమాదిగ, భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ,యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ,ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండలం అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ,మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్, మండల గౌరవధ్యక్షులు మచ్చ సారయ్య, మండల ప్రధానకార్యదర్శి అంబాల సారయ్య, మండల ఉపాధ్యక్షులు బోయిని క్రిష్టయ్య , సంయుక్త కార్యదర్శి అక్కల భద్రయ్య, మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్, నాయకులు ఇల్లందుల మూగయ్య ,దసరాపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకునేలా ప్రజలందరికి అవగాహన కల్పించాలి

**– కాంగ్రెస్ కార్యకర్తలు సర్వేలో అధికారులతో కలిసి భాగస్వాములవ్వాలి**

**– ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగితే నా టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే.**

**– సత్వరమే పరిష్కరిస్తా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు**

**పర్వతగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాల అమలులో భాగంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్ నగర్ గ్రామ ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్దిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్దిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న కానీ పథకాలు రేషన్ కార్డులు ఎల్, ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగిన నా టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ ,మండలం బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న , జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, జిల్లా మాజీ సోషల్ మీడియా చైర్మన్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రభోయిన సాంబరాజు యాదవ్ , మాజీ కో ఆప్షన్ సభ్యులు సర్వర్ ,నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కత్తుల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కత్తుల శ్రీశైలం,చీమల సురేందర్, బర్ల స్వామి,బానోత్ రాజేందర్, నాయకులు అబ్రపురి వెంకటేశ్వర్లు,ఆడెపు కుమారస్వామి, ధోనికి కొమరయ్య , ఉద్యమకారులుమహమ్మద్ గఫూర్, వడ్డె నాగరాజు, అబ్రపురి రాంబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**– 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి**

**వరంగల్ సిటీ, జనవరి 23 (ప్రజాజ్యోతి):** మహానగర పాలక సంస్థ అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడినందున వారిపై తగిన చర్యలు తీసుకోవాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి గురువారం వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మరుపల్ల రవి మాట్లాడుతూ జనవరి 22వ తేదీన మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 40వ డివిజన్ పరిధిలో అన్నపూర్ణ పథకం కింద ఐదు రూపాయలకే భోజనం అందించే కార్యక్రమాన్ని మంత్రివర్యులు కొండ సురేఖ ప్రారంభించారు. మంత్రి రాక వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సిలో స్థానిక కార్పొరేటర్ అయినా మరుపల్ల రవి ఫోటో పెట్టలేదు. దీనిపై నగర మేయర్ గుండు సుధారాణి, సీఎంహెచ్ఓ రాజీ రెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్ లను అడిగిన ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. దీనిపై స్పందించిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తగు విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని మరుపల్ల రవి తెలియజేశారు.







# యువతకు స్ఫూర్తి నేతాజీ..

**-16వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న**
**-16వ డివిజన్ లో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి పండ్లు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు కార్యకర్తలు**



**వరంగల్,(ప్రజాజ్యోతి):** బ్రిటిష్ వాళ్ళకి సింహా స్వప్నం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బీజేపీ పార్టీ 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న అన్నారు.గురువారం రోజున సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా 16వ డివిజన్ లో బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాల వేసి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు,డివిజన్ కౌన్సిల్ గోదాసి అశ్విని కుమార్,బీజేపీ జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు బండారు కళ్యాణి,బీజేపీ జిల్లా నాయకులు సుంకరి రాజు,జాలిగాపు రాంప్రసాద్,శక్తి కేంద్ర ఇంచార్జ్ బైకని వెంకటేష్,భూత్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు బీజేవైఎం నాయకులు విజయ్ స్థానిక నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

**టిడిపి నాయకులు కందుకూరి నరేష్**



**వర్ధన్నపేట జనవరి 23 (ప్రజా జ్యోతి ):** యువతేజం ప్రజలే దేవుళ్ళు అన్న తాత రామారావు నినాదాన్ని మనసారా నమ్ముతున్న యువ నాయకులు నారా లోకేష్ . నేటిని చక్కదిద్దుకుంటూ, రేపటికి ఆశ కల్పించుకుంటూ, నడిచిన వాడే, నడిపించే వాడే, నిలిచేవాడే నాయకుడు, సహాయం చేసే గుణం ఆయన నైజం, న్యాయం ఆయన తత్వం . తండ్రిలోని మంచితనాన్ని పునికి పుచ్చుకొని కష్టాల్లో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ. పసుపు జెండాని నమ్ముకున్న వారికి కొండంత అండగా నిలుస్తూ. అన్నా అంటే నేనున్నా అనే భరోసాని కల్పిస్తూ, నాయకులకు ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలుస్తూ, తాతకు తగ్గ మనవడిగా తండ్రికి తగ్గ తనయుడిగా ఎల్లవేళలా ప్రజాసేవకు అంకితమైన యువ నాయకుడు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గోనె మధుకర్‌హాజ్‌ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి లోకేష్ బర్త్ డే సందర్భంగా కేక్ కటింగ్ చేసి తర్వాత పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల టౌన్ అధ్యక్షులు చిదురాల రామన్న , పరకాల మహిళా నాయకురాలు మెహరాజు బేగం, గీసుకొండ మండల అధ్యక్షులు తాటి సాంబశివరావు , రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు నల్ల రవి, మండల ఉపాధ్యక్షులు, మరిగిద్దె రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ జంతువుల కొరకు విద్యుత్ తీగలు అమరిస్తే కఠిన చర్యలు

**- పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్**

**వాజేడు, జనవరి 23, ప్రజాజ్యోతి:** పోలీస్ శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల భువనపల్లి గ్రామస్థులతో ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ అటవీ జంతువులను వేటాడే ఉద్దేశంతో కరెంట్ తీగలను అమర్చడం వలన జరిగే ప్రమాదాల గురించి గ్రామస్తులకు తగు సూచనలు చేశారు. విద్యుత్ తీగలను అమర్చి అటవీ జంతువులను వేటాడే ఉద్దేశంతో కాని, పంట చేన్లను కాపాడుకొనే ఉదేశ్యముతో కాని ఎవరైనా కరెంట్ తీగలను అమర్చినట్లయితే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలను తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల జారీ నిరంతర ప్రక్రియ

**గత పదేళ్లలో ఎన్నడు లేనివిధంగా రేషన్ కార్డుల మంజూరు**
**ములుగు జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తూడి భగవన్ రెడ్డి**



**మంగపేట, జనవరి 22(ప్రజా జ్యోతి ):** సంక్షేమ పథకాలు జారీ నిరంతర ప్రక్రియ అని గత పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నడు ఇవ్వని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని ములుగు జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తూడి భగవన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న 4 సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసాఅనే నాలుగు సంక్షేమ పథకాల కొరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభ నిర్వహించి అర్హులు ఎవరు అనే అంశంపై పరిశీలన లిస్టులో ఏ ఒక్క పథకం కు అయినా అర్హులు అయినా కూడ పేరు రాలేదు అని చింతించాల్సిన అవసరం లేదు పేరు రానివారు మరల అప్లికేషన్ చేసుకునే విధంగా అవకాశం ఉంది అని ములుగు జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తూడి భగవన్ రెడ్డి అన్నారు.కావాలని బి ఆర్ ఎస్ నాయకులు ఈ ప్రభుత్వం మీద బురుద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ నాలుగు సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంటుంది తరవాత రోజుల్లో అర్హులు అయినా కూడా మళ్లీ అప్లికేషన్ చేసుకోవచ్చు గత ప్రభుత్వంలో కుటుంబ పాలనా చేసిన బీఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారం ఎవరు నమ్మొద్దు. సంక్షేమ పథకానికి అర్హులు ఎవరు ఉన్నా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది కనుక ఎవరు బాధపడకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తూడి భగవన్ రెడ్డి కోరారు.

# ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలన



కమలాపురం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్

**మంగపేట, జనవరి 22 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలన కాదు ఇది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ అన్నారు.కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభల పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఈరోజు ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామ సభ సాక్షిగా ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామసభలు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చిందని,ప్రతి గ్రామం లో తిరగబడుతున్న ప్రజలు, ఎక్కడికక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే మీ ఏడాది కాంగ్రెస్ పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని,గురువారం ఇందిరమ్మ ఇల్లు మరియు వివిధ పథకాలపై అర్హులైన వారిని ఎంపిక చేయాల్సి ఉండగా, అలా చేయకుండా ముందుగా అనుకున్న దాని ప్రకారం గ్రామ సభను తూతూ మంత్రంగా నిర్వహించారని, ఇది గమనించిన లబ్ధిదారులు,ప్రజలు తిరగబడ్డారని వారికి సమాధానం చెప్పలేక అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారని,రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికి ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తున్నారని,మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా,ఆరు గ్యారెంటీలు అమలు ఒక మోసం అని,ఏడాది కాలంలో మీరు చేసిన మోసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని,నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తూ,అడుగడుగునా ప్రశ్నిస్తున్నారని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను కెసిఆర్ గారు రాష్ట్ర ప్రజలకు సమర్ధవంతంగా అందజేశారని,ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని,ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్టియు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎస్కె కుర్బాన్ అలీ, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పట్వోజు సత్యనారాయణ చారి, యలవర్తి శ్రీనివాసరావు,నడిగొట్టు సాంబయ్య,భూక్య రాజేష్, మండల ఎస్సీ సెల్ నాయకులు కదురు మల్లేష్, యాసం హరీష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు గోమాస చందర్ రావు, కోశాధికారి పగడాల వెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శి భూక్యరాములు, బీసీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి పంజాల సత్యం, రైతు కమిటీ అధ్యక్షుడు పున్నం అనిల్ రెడ్డి, ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడు గాజర్ల రాము, గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు కొండూరి పద్మావతి, ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కమిటీ సభ్యులు తుక్కాని లక్ష్మి, కళ్యాణి, అంజమ్మ, ఝాన్సీ, పార్టీ నాయకులు దోమల నర్సయ్య,చుక్క రీసన్, గద్దల రఘు,గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బీస్ సాంబయ్య, పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలకు సౌండ్ స్పీకర్ బహుకరణ

**వరంగల్ సిటీ, జనవరి 23 (ప్రజాజ్యోతి) :** వరంగల్ నగరం రంగశాయిపేటకు చెందిన విశ్రాంత ఉద్యోగి పెంచాల మాధవ్ తరపున వారి కుమారుడు పెంచాల సురేందర్ శంభునిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బ్లూ టూత్ సౌండ్ స్పీకర్ అందించారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ కు ఇట్టి స్పీకర్ అందించారు. ఈ సందర్భంగా పెంచాల మాధవ్ కు పాఠశాల ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**– 42వ డివిజన్ వార్డు సభలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**

**వరంగల్ సిటీ, జనవరి 23 (ప్రజాజ్యోతి):** వార్డుసభల ద్వారా అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. గురువారం రంగశాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్లో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన ప్రజాపాలన వార్డుసభ జరిగినది. ఈ వార్డుసభలో కార్పొరేటర్ మరియు అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం మూలంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మరియు అదనపు కుటుంబ సభ్యుల నమోదులను ఈ వార్డు సభల ద్వారా ఎంపిక చేస్తున్నదని అన్నారు. అంతే కాకుండా ఈ వార్డు సభలలో నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాల కొరకు నూతనంగా దరఖాస్తులను అందించాలని గుండు చందన పూర్ణచందర్ డివిజన్ ప్రజలను కోరారు. ఈ వార్డు సభ ద్వారా 42 వ డివిజన్లో ఇప్పటివరకు 90 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా 193 రేషన్ కార్డుల దరఖాస్తులు ఎంక్వయిరీ చేయనున్నారని, పూర్తిస్థాయిలో



ఎంక్వయిరీ చేసి అర్హులైన వారందరికీ కూడా రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని అన్నారు. కొత్త దరఖాస్తు దారులు ఎవరైనా ఉంటే కాశిబుగ్గలోని జి డబ్ల్యూ ఎం సి సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయవచ్చని గుండు చందన పూర్ణచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ క్లస్టర్ ఆఫీసర్ అనిల్ కుమార్, వరంగల్ ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, డివిజన్ ఆఫీసర్ ఆరోగ్యం, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, నాయకులు ఎలుగు సాంబేశం, దామెరకొండ కరుణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, బొలుగొడ్డు అనిల్, కిరణ్, రమేష్, శ్రీను, బషీర్, చంద్రమౌళి, వేణు, మల్లయ్య, నరేష్, సుమన్, ప్రవీణ్, రవి, కుమారస్వామి, విజయ, హేమలత, పద్మ, కల్పన లతో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మెప్మా సి ఓ ప్రవీణ్, శానిటరీ జవాన్లు అశోక్, రాజయ్య, ఆర్పీలు కవిత, సురేఖ, రమ, భార్గవి, శ్రీకళ, మహేశ్వరి లతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న ప్రజలకు చేయు విధానందించడమే ఫౌండేషన్ లక్ష్యం





**రాయపర్తి, జనవరి 23, ప్రజా జ్యోతి.**

బాధిత కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం " చేయూత ఫౌండేషన్" ఆధ్వర్యంలో 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం. రాయపర్తి మండల కేంద్రానికి అంబేద్కర్ కాలనీ కి చెందిన జలగం (ఐత) లావణ్య రవి దంపతుల కుమారుడు అన్వేష్ మడికొండ సోషల్ వెల్ఫేర్ పాఠశాల లో 8 వ తరగతి చదువుతుండగా జ్వరం వచ్చి న్యూమోనియా , గుండే సంబంధిత వ్యాధి రావడం తో హన్మకొండ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన జలగం అన్వేష్ వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం 5000 ఐదు వెల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చేయూత ప్రతినిధులు మాట్లాడుతూ ఆపదలో వున్నా ప్రజలకూ అండగా నిలిచి చేయూత నివ్వడంమే ఫౌండేషన్ ధ్యేయం అని పేర్కొన్నారు.బడుగుబహీనవర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న చేయూత ఫౌండేషన్ ప్రతినిధులకు అన్వేష్ కుటుంబము తరుపున ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు అయిత సంపత్, ఐత మారుతి, ఐత శ్రీనివాస్ , ఐత మల్లేష్, నల్ల యాకయ్య, ఐత బాబు, ఐత రాజు %ా%% చంద్రయ్య, ఐత రమేష్ బాబు, ఐత నరేష్ , ఐత భాస్కర్, ఐత పిరనీ యాకయ్య ,ఐత గౌరీ వరుణ్,ఐత సందీప్, ఐత మహేష్, గౌరీ రాకేష్, ఐత ప్రదీప్ తతితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి దినపత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించిన మండల అధికారులు





**పర్వతగిరి, జనవరి 23 (ప్రజా జ్యోతి):** పర్వతగిరి,జనవరి23 పర్వతగిరి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో మండల జనం సాక్షి రిపోర్టర్ షేక్ అజిమ్ ఆధ్వర్యంలో స్థానిక మండల అధికారులు తహాశీల్దార్ టి.వెంకట స్వామి, ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్, మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్ సంయుక్తంగా జనం సాక్షి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుటతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో జనం సాక్షి దినపత్రిక ముందుందని అన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.ప్రవీణ్ జనం సాక్షి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్రవంతి, అసిస్టెంట్లు నీరటి వీరేష్, పబ్బ శంకర్, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు మధుర కోళ నాగరాజు, గౌరవ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్ కుమార్, కోశాధికారి నాగుల రాజు, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ గడ్డం రాజశేఖర్, భూక్య ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు



**వరంగల్ సిటీ, జనవరి 23 (ప్రజాజ్యోతి):** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్ ఘన నివాళులు అర్పించారు. గురువారం నగరంలోని కరీమాబాదులో గల నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ సభలతో ప్రజల్ని మభ్యపెడుతున్న ప్రభుత్వం

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట జనవరి 23 (ప్రజా జ్యోతి ):** స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనే దమ్ము లేక ప్రజల్ని గ్రామసభలతో మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కుంటి సాకులు చెబుతూ తప్పుడు సర్వేలు నిర్వహించి అర్హులైన వారిని కూడా జాబితాలో నుంచి తొలగించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే లిస్టులో పేర్లు చేర్చి అర్హుల జాబితా ప్రకటిస్తున్నారని అదేవిధంగా ఎన్నికల సమయంలో రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాత్రం ఉపాధి హామీ పథకాన్ని ప్రాతిపదికగా తీసుకొని తూతూ మంత్రంగా పథకాన్ని అమలు చేయడానికి చూస్తుందని మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. అదేవిధంగా రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి 15000 రూపాయల చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు 12,000 మాత్రమే ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. ఇక పోతే పెన్షన్లపై మాట్లాడడానికి ప్రభుత్వానికి దమ్మే లేకుండా పోయిందని అదేవిధంగా ప్రకటించిన జాబితాలో పేర్లు ఉన్న వారికి కూడా ఎప్పటి వరకు ఇండ్లు నిర్మించి ఇస్తారో తేదీ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ప్రజల్ని మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కాబట్టి ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి ప్రజలను కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పే విధంగా భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున పోరాడి ప్రజలకు రావలసిన పథకాలను ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించే విధంగా పోరాటం చేస్తామని మహేందర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కూడా ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని గుర్తించి ప్రజల్ని మోసం చేయకుండా వారి ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు న్యాయం చేయకూరే విధంగా పని చేయకపోతే వారిని కూడా గ్రామాల్లో తిరగనివ్వమని మహేందర్ రెడ్డి అన్నారు.

# ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**– వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**

**పర్వతగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :** మండలపరిధిలోని మూడెత్తుల తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను, తరగతి గదిని పరిశీలించి పాఠశాలకు కావాల్సిన వసతులను కల్పిస్తానని తెలియజేస్తు అంగన్వాడి కేంద్రం పిల్లలతో సరదాగా మాట్లాడి వారిని ఆనందింప చేశారు. ఎమ్మెల్యే నాగరాజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మూడెత్తుల తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

**- డబల్ బెడ్ రూమ్ ఇళ్లకే ఇందిరమ్మ ఇల్లు**

**- సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు**

**వెంకటాపురం,జనవరి 23 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం నిజమైన నిరుపేదలందరినీ ఇందిరమ్మ పథకాలకు అర్హులుగా ప్రజాపాలన గ్రామసభలలోని ప్రకటించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం.వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీసీ మరిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలపై అధికారులను నిలదీశారు.ఇందిరమ్మ ఇంటి సర్వేలో అధికారులు,అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై అర్హులైన వారికి కాకుండా వారికి నచ్చిన వారి పేర్లను గ్రామసభలో ప్రకటించటంతో సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ భరోసా లబ్ధిదారులకు కచ్చితంగా ఉపాధి హామీ జాబ్ కార్డు20 రోజులు పని దినాలు ఉండాలనే నిబంధనలను తొలగించాలని అన్నారు.కేవలం 2023-24 సంవత్సరాలలో ఉపాధి పనిని చేసిన వారి పేర్లను ఇందిరమ్మ భరోసా లబ్ధిదారుల కింద ప్రకటిస్తే మండలంలోని మిగతా పేదల పరిస్థితి ఏమిటి అంటూ అధికారులను ప్రశ్నించారు.గ్రామసభలలో 20 నుండి 30 మందిని మాత్రమే లబ్ధిదారులను ప్రకటించే చర్యలకు స్వస్తి పలకాలని అన్నారు.పనిచేయడానికి సిద్ధంగా ఉన్న సగం మందికి పైగా



ప్రభుత్వం పని చూపించగా పోయిందని చేసిన పనులకు కూలి డబ్బులు ఇవ్వడానికి నెలలు తరబడి ఉన్న పరిస్థితి కూలీలు చూశారని ఆయన తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కార్డు పని దినాలను లబ్ధిదారులకు క్రైటీరియాగా తీసుకోవడం అంటే పేదల సంఖ్యని కుదించడమే అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి,పిఎసిఎస్ మండల ఉపాధ్యక్షుడు చిట్టెం ఆదినారాయణ,మండల నాయకులు సాధనపల్లి.దేవి,సుహాసిని,కట్ల మహేశ్వరరావు,గుండమల్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి వీల్ చైర్ పంపిణీ

**వెంకటాపురం,జనవరి 23 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా,వెంకటాపురం మండలం వాజేడు మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన శ్యామల.శ్రీకాంత్ కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో అతని వెన్నుపూస విరిగిపోయి రెండు కాళ్లు సచ్చుపడిపోవడం జరిగింది.అప్పటివరకు తనకున్న వీల్ చైర్ పాడైపోవడంతో ఆ విషయాన్ని వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ దృష్టికి తీసుకువచ్చారు.సీఐ వెంటనే స్పందించి బచ్చు.రవిచంద్రను సంప్రదించారు.ఆయన శ్రీకాంత్ కొరకు వీల్ చైర్ తెప్పించి బాధితుడికి సిఐ చేతుల మీదుగా పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్,వనపర్తి రవీందర్,ఏఎస్ఐ రామచంద్రు,కానిస్టేబుల్ మల్లయ్య పాల్గొన్నారు.



## జలగం అన్వేష్ కుటుంబ సభ్యులకు బియ్యం నూనె పంపిణీ చేసిన ఎస్.అర్.అర్. ఫౌండేషన్ ప్రతినిధులు

**రాయపర్తి, జనవరి 23, ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండల కేంద్రంలో ఇటీవల జలగం రవి కుమారుడు జలగం అన్వేష్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందగా, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి, డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద ఉండగా గురువారం అతన్ని ఇంటి వద్ద పరామర్శించి, 50 కేజీ ల బియ్యం ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు చెవ్వ



కాశి నాథం రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడల్లో రోడ్లు అధ్వానం

**రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 23 (ప్రజాజ్యోతి)**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ పద చౌక్ వద్ద రోడ్డు పరిస్తితి అధ్వనంగా గుంతలు పడి ప్రజలకు అసౌకర్యంగా మారాయి. వచ్చిపోయే వాహన దారులు నానా ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కూడలిలో భారీ గుంతలు ఏర్పడి టు వీలర్ వాహనదారులు కింద పడిపోయి గాయాలైన పరిస్థితులు ఉన్నాయని కార్లు లారీలు ఎన్నో ఆ గుంతలో పడి వాహనాలు చెడి పోతున్నాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. ఇదే కాకుండా ప్రధాన రహదారులను ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రధాన రోడ్లపై దృష్టి సారించి శ్రీ పద విగ్రహం మూల మలుపు దగ్గర గుంతలు పడకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మరమ్మతులు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.





## మనసున్న మనిషి:-మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్



**(మూగ) సాయిలుకు బట్టలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నరు**

**కొత్తగూడ జనవరి 23(ప్రజాజ్యోతి )**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన చిన్నల సాయిలు (మూగ) తనను ఎవరు పట్టించుకోకపోవడంతో గత కొంతకాలంగా కొత్తగూడ మండల కేంద్రంలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు నిత్యం ఒకే బట్టలపై ఉండడంతో చూసిన నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య . లావణ్య వెంకన్న లు బట్టలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు

## నల్లు శ్రీకాంత్ రెడ్డికి మంత్రి పొంగులేటి పరామర్శ

**- శ్రీకాంత్ రెడ్డికి మాతృవియోగం**



**మరిపెడ,జనవరి23(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్టర్ నల్లు శ్రీకాంత్ రెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి నల్లు పద్మ(60) బుధవారం అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బురహాన్ పురంలోని శ్రీకాంత్ రెడ్డి ఇంట్లో గురువారం పద్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి సోదరుడు నల్లు అశోక్ రెడ్డి,కుటుంబసభ్యులను పరామర్శించి,ఓదార్చారు.మంత్రి వెంట ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్ మువ్వా విజయ్ బాబు,జిల్లా డీసీసీబీ చైర్మెన్ తాళ్లూరి బ్రహ్మయ్య,నూకల అభినవ్ రెడ్డి, పానుగోలు రాంలాల్,గంధసిరి అంబరీష,కాంగ్రెస్ నాయకులు పాశం నరేష్ రెడ్డి,ఖమ్మం జిల్లా నాయకులు కళ్లెం జాన రెడ్డి ఉన్నారు.

**నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..** ఖమ్మం జిల్లా పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తంబూరి దయాకర్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాజొద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు, కోట వెంకట్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,కుడితి వెంకట్ రెడ్డి, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, రామసహాయం రఘునందన్ రెడ్డి, కుడితి నర్సింహా రెడ్డి తదితర ప్రముఖ నాయకులు నల్లు పద్మకు నివాళులర్పించారు.పరామర్శించిన వారిలో నల్లబోలు ప్రవీణ్ రెడ్డి,తేజావత్ నెహ్రూ,తేజావత్ భరత్,మాజీ ఎంపీటీసీ గుగులోతు రమేష్,రాచకొండ అంజి, ఈర్ల రవి తదితరులున్నారు.

## సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు

**ఘనంగా నివాళులర్పించిన గ్రామ పౌరులు**

వర్ధన్నపేట జనవరి 23 (ప్రజా జ్యోతి ): భారత విప్లవ యోధుడు స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 128 వ జన్మదినాన్ని , వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. విప్లవం ద్వారానే స్వతంత్రాన్ని సంపాదించవచ్చు అని భారత యువకుల్ని భారత స్వాతంత్రం వైపు నడిపించిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు దీకొండ ఉపేందర్, పోషల మధుకర్, బూడిద శ్రీనివాస్, గద్దల శ్రీనివాస్, బేతి వెంకటరమణ, పోశాల సుధాకర్ ,కక్కర్ల ఆగయ్య ,ఖేతి వేణు కుమార్, తాళ్ల పెల్లి నరసింహులు, బెల్లి బచ్చన్న ఆబర్ల సాంబరాజు, కావటి రాజు, లక్ష్మీరాం నాయక్, మాజోజు సత్యనారాయణ, మాజోజు శ్రీనివాస్. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# పేదల అభివృద్దే ప్రజా పాలన లక్ష్యం

**పరకాల మున్సిపల్ చైర్ పర్సన్**

**పరకాల, జనవరి 23, ప్రజా జ్యోతి.**

పరకాల మున్సిపల్ పరిధిలోనీ సి ఎస్ ఐ స్కూల్లో జరిగిన మూడవ రోజు ప్రజా పాలన 1,2,12,13,14 వార్డులలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ పేద ప్రజలను అభివృద్ధి చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ



లక్ష్యమని, లిస్టులో ఎవరి పేరైనా రానిచో ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కె .సుష్మ , ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, బండి రాణి, శనిగారపు రజిని, మార్క ఉమా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఫాతిమా, హెల్త్ డిపార్ట్మెంట్ ఆశ వర్కర్లు సిబ్బంది, ఆర్ పి లు, వార్డ్ ఆఫీసర్స్, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 60వ డివిజన్ లో ప్రజా పాలన వార్డు సభ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 23, ప్రజా జ్యోతి.**

వరంగల్ మహా నగర పాలక సంస్థ 60 డివిజన్ లో ప్రజా పాలన వార్డు సభను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాలుగు పథకాలకు సంబంధించి సభల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ మున్సిపల్ పరిధిలో ఉన్నందున వ్యవసాయ యోగ్యం కానీ భూములు ఉండడంతో రైతు భరోసా వర్తించదని పేర్కొన్నారు. రేషన్ కార్డుల కోసం కొత్త దరఖాస్తులతో పాటు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసేందుకు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు



చేసుకున్నారని అన్నారు. వాటన్నింటినీ పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సామాజిక ఆర్థిక సర్వే సందర్భంగా తమకు రేషన్ కార్డు లేదని పేర్కొన్న వారి వివరాల పరిశీలిన దాదాపు పూర్తయిందని చెప్పారు. ఇవే కాకుండా ఇంకా ఎవరైనా రేషన్ కార్డు లేని వారు ఉన్నట్లయితే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వార్డు సభలలో అలాంటి వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మై భారత్ వాలంటీర్లకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన సదస్సు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 23, ప్రజా జ్యోతి**

నెహ్రు యువ కేంద్ర మై భారత్ వాలంటీర్లకు ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగించిన డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మరియు కాజిపేట్ ట్రాఫిక్ పోలీస్ కమిషనరేట్ వరంగల్ నెహ్రు యువ కేంద్రం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశానుసారం కాజీపేట లో నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ వీక్ సందర్భంగా గురువారం రోజు పింగిలి డిగ్రీ కాలేజ్ లో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంకు హాజరైన ముఖ్య అతిధులు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మరియు ఐ ఆర్ సి ఎస్ స్టేట్ ఈసీ మెంబర్ ఇవి శ్రీనివాసరావు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కుప్పాల శ్రీనివాస్, ఏసిపి ట్రాన్స్పోర్ట్ వై సత్య నారాయణ, సిఐ నాగబాబు, పింగిలి కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ , ప్రొఫెసర్ సుహాసిని మరియు అధ్యాపకులు ప్రొఫెసర్ రామకృష్ణ లు నెహ్రూ యువ కేంద్ర మై భారత్ వాలంటీర్లకు రోడ్ సేఫ్టీ అవగాహనతో




గొప్ప సందేశాన్ని ఇస్తూ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ రూల్స్ పట్ల శిక్షణ పొందిన వాలంటీర్లు రోడ్డు భద్రత సంస్థ ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తారీకు నుంచి 31 తారీకు వరకు రోడ్డు భద్రతపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని ప్రతి వాహనదారుడు నేను మంచి స్థితిలోనే బండి నడుపుతున్నాం అనుకుంటాడు కానీ ఎదుటి వచ్చే వాహనం ఎలా వస్తుందో తెలవదు. అటువంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ట్రాఫిక్ సిగ్నల్స్ ను అనుసరించి తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రత పాటిద్దాం ప్రమాదాల నివారిద్దాం రోడ్డు భద్రతా మనందరి బాధ్యత ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం పోలీసులకు సహకరిద్దామని నినాదాలతో కాజిపేట్ జంక్షన్ ఫాతిమా చౌరస్తాలో మానవహారం, ఫ్లాష్ మాబ్, వీధి నాటకం, చేశారు. ఇట్టి కార్యక్రమంలో పింగిలి డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ అధ్యాపక బృందం, మారుతి సుజుకి డ్రైవింగ్ స్కూల్ జన్ను శ్యామ్, విద్యార్థిని విద్యార్థులు యువజన సంఘాలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి :** జనవరి 23, ప్రజా జ్యోతి. రంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 8వ డివిజన్ గుడిబండల్ వద్ద స్మార్ట్ సిటీ కింద 1 కోటి రూపాయలతో గుండి బండల్ నుండి టైలర్ స్ట్రీట్ వరకు నిర్మించనున్న సి.సి. రోడ్డు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు మరియు నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తక్కలపల్లి మనోహర్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మన్, మాజీ కార్పొరేటర్లు పుప్పల ప్రభాకర్, వీరగంటి రవీందర్, నాయకులు పులి రాజు, నలుబోల సతీష్, జిల్లా మహి ళా కాంగ్రెస్ అధ్యకురాలు బంక సరళ, మహమ్మద్ జాఫర్, మన్నన్, సంసాని వంశీ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**పరకాల సిఐ క్రాంతి కుమార్.**

**పరకాల, జనవరి 23, ప్రజా జ్యోతి.**




రోడ్డు రక్షణ వారోత్సవాలలో భాగంగా నడికూడ ప్రభుత్వ పాఠశాలలో పరకాల సిఐ వి క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అందరూ తూచా తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ వేసుకోవాలని. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. అందరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జీవనం సాగించాలని కోరడం జరిగింది.

# ఊరుగొండ ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటి ఎన్నిక..

**దామెర, జనవరి 23, ప్రజాజ్యోతి:** ఊరుగొండ ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటి ఎన్నిక జరిగింది. గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోలెపాక రాజు, ప్రధాన కార్యదర్శిగా నల్ల మహేశ్, ఉపాధ్యక్షునిగా నల్ల రాజు, నల్ల ప్రణయ్, పొలెపాక రాజేందర్, జన్ను రమేశ్, సహాయ కార్యదర్శి గొర్రె పవన్, ప్రచార కార్యదర్శి గా జన్ను రాజేందర్, నల్ల అన్వేష్ లను ఎన్నుకున్నారు. ఈ కమిటి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంద రాజు, దామెర ఎమ్మార్పిస్ మండల అద్యకుడు గోవిందు రవి కుమార్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జన్ను మల్లయ్య, మాజీ సర్పంచ్ జన్ను రాం చందర్, మాజీ ఉప సర్పంఛ్ జన్ను విద్య సాగర్, పొలెపాక ఆరోగ్యం, పోలెపాక శ్రీనివాస్, జన్ను కమలాకర్, పోలెపాక బిక్షపతి, జన్ను సాంబయ్య ,నల్ల సుధాకర్, పొలెపాక ప్రశాంత్, పోలెపాక ప్రవీణ్, పోలెపాక అర్జున్, పోలెపాక లక్ష్మి నారాయణ, జన్ను విజయ్, జన్ను సుమన్, సుదర్శన్, జన్ను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు






## ప్రతి దరఖాస్తు పరిశీలిస్తాం ఏవో రాకేష్

**దామెర, జనవరి 23, ప్రజాజ్యోతి:**
అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేస్తుందని, లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారి ఏవో రాకేష్ అన్నారు. గురువారం దామెర మండలంలోని కోగిల్వాయి గ్రామ పంచాయతీలో కార్యదర్శి మునుకుంట్ల సరళ అధ్యక్షతన ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించనైనది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలను గ్రామ పంచాయతీలో చదివి వినిపించారు. లిస్టులో పేరు లేదని ఆందోళన చెందవద్దని చెప్పారు. గ్రామ సభలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి ఎంపిక జరుగుతుందన్నారు. అలాగే ఎక్కడైతే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు గాని, రేషన్ కార్డు గాని, జాబితాలో రానివారు దరఖాస్తు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగిలి లావణ్య, పాకాల మంజుల, పోటు వంశీ, ఆకునూరి సృజన్, గుండా సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం

**తహసిల్దార్,**

**శాయంపేట జనవరి 23 ప్రజా జ్యోతి :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని కాట్రపల్లి, ప్రగతిసింగారం, గంగిరేణి గూడెం, గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 26న అమలు చేయనున్న రైతు భరోసా, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేస్తామని అన్నారు. వ్యవసాయ భూములను నాల కింద మార్చి గృహం నిర్మాణాలు చేసుకున్న భూములకు రైతు భరోసా వర్తించదని స్పష్టం చేశారు. గ్రామ సభలో అర్హులుగా మీ యొక్క పేరు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంఈఓ స్పెషల్ ఆఫీసర్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## స్థానిక ఎలక్షన్లో గెలవడం కోసమే, సంక్షేమ పథకాలు

**శాయంపేట జనవరి 23 ప్రజా జ్యోతి :** స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసమే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొచ్చారంటూ బి ఆర్ ఎస్ నాయకులు వాపోయారు. గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆరికిల్ల ప్రసాద్ శాయంపేట ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ ప్రజలకు మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం అవుతున్న అప్పటినుండి ఇప్పటివరకు కూడా ప్రజల వద్ద నుండి ప్రజా పాలన అంటూ మండల కేంద్రం నుండి 14 194 దరఖాస్తులు తీసుకున్నారని ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా పరిష్కరించలేదని అన్నారు. ఒకసారి ఇంటింటి సర్వే అని మరొకసారి ప్రజా పాలన గ్రామసభలు అని ఇప్పుడు ప్రజల వద్ద అప్లికేషన్ తీసుకోవడమే తప్ప ప్రజలకు సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూర్చిన దాఖలాలు లేవు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలలో పేర్లు నమోదు చేస్తూ వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారు తప్ప ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పటివరకు కూడా ఏ ఒక్క మామూలు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం అందలేదని కేవల వాళ్లు కార్యకర్తలను కాపాడుకోడానికే సంక్షేమ పథకాలు పెట్టారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు వ్యతిరేకత వస్తుందని కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసమే ప్రజలను అయోమయంలోకి గురి చేస్తున్నారని సంక్షేమ పథకాలకు లబ్ధి చేకూరుస్తలేరు ఇలాంటి చర్యలే చేస్తే రాబోయే కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గాజ రాజేందర్ అరికెల్ల దేవయ్య సోషల్ మీడియా శాయంపేట కన్వీనర్ దైనంపల్లి సుమన్ కరణ్ బాబు కూతాటి రమేష్ గ్రామ కార్యదర్శి ఎండి రాజ్ మహమ్మద్ అరికిల్ల వెంకట్ అర్జల ఆది రెడ్డి దూదిపాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిరాక్స్ సెంటర్ల వద్ద బారులు తీరిన జనాలు

మొదటి పేజీ తరువాయి

అందుతాయో లేదో గాని కొంతమంది జిరాక్స్ సెంటర్ యజమానులు కిరాణం షాపు యజమానులు ఒక్కో దరఖాస్తు ఫారం కి 10 రూపాయల చొప్పున అదనంగా తీసుకుంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్న క్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఈ నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి గ్రామ సభలో అర్హుల లిస్టు తెలుపుతున్నారు. లిస్టులో పేరు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవడానికి జిరాక్స్ సెంటర్లను కిరాణా షాపులను ఆశ్రయించడంతో కేవలం 3 రూపాయలకు దొరికే ఫారం ను 10 రూపాయలకు అమ్ముతున్నారు. దీంతో ప్రజలకు పాత సామెత గుర్తుకొచ్చి గాలి వచ్చినప్పుడు తూర్పాల పట్టడం అంటే ఇదేనేమో అంటూ చర్చించుకుంటున్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి ఆదర్శం

**ఇఫ్లూ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజారామ్**



**హసన్ పర్తి,జనవరి-23(ప్రజా జ్యోతి):** భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర కీలకమైందని ఇఫ్లూ యూనివర్సిటీ ప్రొఫెసర్ కంకటి రాజారాం అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని నేతాజీ శిశు మందిరిలో నేతాజీ జయంతి ఉత్సవాలను వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ వి జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారాం మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల కృషి,క్రమశిక్షణతో అన్ని నైపుణ్యాలను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం ఈ పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన దాడి ప్రశాంత్, గడ్డం వంశీకృష్ణ, గడ్డం మధుమితలను సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శివకుమార్, ఉపాధ్యాయునీరాలు శ్రీవాణి, సంగీత, పావని, మమత, రజిత,దివ్య,రలిత, సౌమ్య, స్వప్న, సౌమిక, సుదిస్మాదేవిలు పాల్గల్గోన్నారు. సమావేశానికి ముందు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు దేశ నాయకుల వేషధారణతో హసన్ పర్తిలో నిర్వహించిన ర్యాలీ ఆకట్టకుంది.

## ఆలయ నిర్మాణ పనుల పరిశీలించిన రెడ్ క్రాస్ చైర్మన్..

**దామెర, జనవరి 23, ప్రజాజ్యోతి:**
దామెర మండలం ల్యాదళ్ల గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం పున:నిర్మాణం పనులను హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పరిశీలించారు. గ్రామస్తులు, పెద్దలతో కలిసి ఆయన స్వగ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుంది అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు చిరంజీవి, పిట్టల రమేష్, రవి, ఇండ్ల రాజు, మందాటి శ్రీకాంత్ , నవీన్, అనిల్, సుమంత్, రోహిత్, శ్రీకాంత్, రాజ్ కుమార్, గొడిశాల సాంబరాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చెప్పాల ప్రభాకర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలి





## ప్రభాకర్ జీవిత చరిత్రను పుస్తక రూపంలోకి తేవాలి

## ఆయన పేరు ప్రతి సంవత్సరం స్మృతి సూచనకు కార్యచరణ చేయాలి

## ఎమ్మెల్సీ కోదండరాం

**భీమదేవరపల్లి జనవరి 23 ప్రజా జ్యోతి..** .చెప్పాల ప్రభాకర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలి ,ప్రభాకర్ జీవిత చరిత్రను పుస్తక రూపంలోకి తేవాలి , ఆయన పేరు ప్రతి సంవత్సరం స్మృతి సూచనకు కార్యచరణ చేయాల నీ జేఏసీ నాయకులు ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. గురువారం మండలంలోని ధర్మారం గ్రామంలో నిర్వహించిన చెప్పాల ప్రభాకర్ సంస్మరణ సభలో కోదండరాం హాజరై నారు. ఈ సందర్భంగా హాజరైన అతిధులు చెప్పాల ప్రభాకర్ దంపతుల చిత్రపటాలకు పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చెప్పాల ప్రభాకర్ సేవలను పలువురు కొనియాడారు. కోదండరాం మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు రోజురోజుకు వెంటాడి ఇబ్బంది పెట్టిన క్యాన్సర్ వ్యాధితో తన భార్య జ్యోతక్కమరణించిన తనకు కూడా గుండె నొప్పి వచ్చి శాస్త్ర చికిత్స జరిగినప్పటికీ ఏ ఆశయం కోసమైతే ఈ సమాజంలో బతకాలనుకున్నాడో ఈ సమాజం కోసం ఏదైతే పనిచేయాలనుకున్నాడో చివరి శ్వాస వదిలేవరకు చెప్పాల ప్రభాకరు తను నమ్మిన బాటలో నడిచి ఇవ్వాళ ఈ సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వడం గుర్తు చేశారు. ఈ సమాజంలో ప్రభాకరు ఏ వర్గాల కోసం తపనపడ్డాడు ,ఈ వర్గాల కోసమో పోరాటం చేసిందో తన నమ్మినటువంటి సిద్ధాంతాన్ని ఆచరణలోకి తీసుకొచ్చిండు. ఆ వర్గాల ప్రజలందరూ కూడా ఇవాళ ప్రభాకర్ యొక్క ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఎంతో ఈ సమాజంలో ఉన్నటువంటి అవినీతిపైన అణిచివేతలపైన అసమానతుల పైన దోపిడి పైన కార్పోరేట్ వ్యవస్థ ,ఇవ్వాల సమాజంలో చేసేటువంటి అంశాలు అన్నిటి పైన మనమంతా కూడా సంఘటితంగా కలిసి ముందుకు సాగితే అతనికి ఒక ఘనమైనటువంటి నివాళి అర్పించిన వాళ్ళం అవుతాం అన్నారు. అంతేకాకుండా ప్రభాకర్ మన మధ్యలో లేకపోయినా ఆయన కార్యక్రమాలను ఒక కార్యచరణ రూపంలో ఆచరణలో పెట్టాలని ప్రతి ఒక్కరు మనసులో ప్రభాకర్ ఉన్నాడని అనుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ పేరుతో చిన్న పుస్తకం ఏర్పాటు చేయాలని అతని జీవిత చరిత్రను రాసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అదేవిధంగా ప్రతి సంవత్సరం ఆయన జ్ఞాపకార్థం ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలని అంతేకాకుండా మెమోరియల్ ఏర్పాటు చేయాలని కోదండరాం సూచించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వాళ్ళు నాయకత్వానికి ఉద్యమానికి ఒక విలువ ఇస్తాడంటే ఇంతకుముందే పెద్దలు కోదండరాం చెప్పినట్టు మేము జగిత్యాల మెట్పల్లి కోరుట్ల కరువు యాత్ర పైన రైతుల యొక్క ఆత్మహత్యలపైన అధ్యయనం చేసే క్రమంలో పటా అక్కడ కోరుట్ల లోపట రాత్రి అయిన తర్వాత సార్ వెంబడి పోలీసోళ్ళు చాలామంది వచ్చిండ్రు రాత్రి అయినాక అందరూ వదిలిపెట్టి పోయారు ఆరోజు జ్యోతి కి ఒక పెద్ద సమస్య ఏర్పడ్డది. మరి మనము నువ్వు వెళ్ళు అప్పుడు మా దగ్గర ఒక జీపు ఉన్నది మా నాయకుడిని కాపాడుకోవడము ఒక లక్షణం అది ఒక లక్షణం అది వాళ్ళ సార్ను వదిలిపెట్టి పోవడం అనేది సరి అది కాదని చెప్పి సార్ వెంట మూడు రోజులు తన ఇంట్లో తన భార్య మంచిగ లేకున్నా నాయకుని కాపాడుకోవాలని చెప్పి మాటలతో కాకుండా చేతలలో చూపించినటువంటి ఒక మంచి దర్శనీయుడు చెప్పాల ప్రభాకర్. ఈ కార్యక్రమంలో విద్యావంతులు వేదిక కరీంనగర్ జిల్లా బాధ్యులు ముఖ్యర రాజు, హనుమకొండ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వలక్ష్మారెడ్డి, మండల జె ఏసి కన్వీనర్ దేగల సారయ్య, ఏరుకొండ నరసింహస్వామి, మేకల వెంకన్న, వంగ రవీందర్ ,జన్ను జకర్య, కొలుకూరి రాజు, మంగ రామచంద్రం,చెప్పాల ప్రకాష్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సంయుక్త దాడులు

**శాయంపేట జనవరి 23 ప్రజా జ్యోతి :**

గుడుంబా స్తావురాలపై సంయుక్తంగా దాడుల నిర్వహించి, 40 లీటర్ల గుడుంబా స్వాధీన పరుచుకొని ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్, వరంగల్ అర్బన్ స్టేషన్ టీమ్, పరకాల స్టేషన్ టీమ్ కలిసి మండలంలోని సూర్యనాయక్ తండా లో పెద్ద ఎత్తున దాడులు నిర్వహించామని ఈ దాడులలో 40 లీటర్ల గుడుంబా, గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన 500 లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేసి గుడుంబా తయారు చేస్తున్న గుగులోత్ విజయ, జర్పుల జ్యోతి, బానోత్ మమత ల పై కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు జ్యోతి, పద్మ, శిరీషారెడ్డి,సిబ్బంది లక్ష్మణ చారి, రవీందర్, విజయ్ కుమార్, సురేష్, వెంకన్న, రాజయ్య, వరుణ్,శ్రీనాథ్ పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్స్ జిల్లా కమిటీ ఎన్నిక

**భీమదేవరపల్లి జనవరి 23 ప్రజాజ్యోతి..**







ఎలక్ట్రానిక్స్ జర్నలిస్ట్ జిల్లా కమిటీలో మండలానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినందుకు రాష్ట్ర నాయకులకు మండల బాధ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్-143 అనుబంధ తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నక్కలగుట్టలోని హరిత కాకతీయ హెూటల్లో బుధ వారం జరిగిన యూనియన్ సమావేశంలో జిల్లా కమిటీని రాష్ట్ర నాయకుడు యోగేందర్ ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా బూరం ప్రశాంత్, కార్యదర్శిగా తాళ్లపెల్లి వేణుగోపాల్, కోశాధికారిగా గొర్రె సంజీవ్, ఉపాధ్యక్షులుగా ఇనుగాల కిశోర్, సంపత్, జగదీష్, ఎల్.శ్రీనివాస్, గట్టు రఘు, నల్ల దిలీప్, సుమంత్, జాయింట్ సెక్రటరీలుగా సుధీర్, శ్రీకాంత్, సల్మాన్, రంజిత్, భాస్కర్, రమేష్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా భిక్షపతి, హరినాథ్, రమేష్, భిక్షపతి, జక్కుల నాగరాజు, రాజేష్, వంశీ, అమర్, మురళి ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు బీఆర్. లెనిన్, సీహెచ్. సుధాకర్, రాజ్ నారాయణ, తుమ్మ శ్రీధర్ రెడ్డి, మెండు రవీందర్, మస్కపురి సుధాకర్ పాల్గొన్నారు.

## పదవి కాలం ముగిసినా పేర్లు తొలగించలేదు..

### అధికారుల తీరుపై విమర్శలు

**దామెర, జనవరి 23, ప్రజాజ్యోతి:** సర్పంచ్, పాలక వర్గం పదవి కాలం ముగిసినా పేర్లు తొలగించక పోవటంతో అధికారుల తీరుపై ప్రజలు విమర్శిస్తున్నారు. దామెర మండలం కోగిల్వాయి గ్రామ సర్పంచ్, పాలక వర్గం పదవి కాలం ముగిసినప్పటికి పంచాయితీ కార్యాలయంలో పేర్లు దర్శనమిచ్చాయి. గురువారం ప్రజా పాలన గ్రామ సభకు వచ్చిన గ్రామస్తులు అధికారుల తీరుపై మండి పడ్డారు. పదవి కాలం ముగిసింది, ప్రభుత్వం మారింది అయినా పాలక వర్గం పేర్లు తొలగించలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని పేర్లు తొలగించాలని గ్రామ సభలో డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా దామెర మండలం కోగిల్వాయి గ్రామంలో అత్యధికంగా గుట్టలు ఉన్నాయి. అధికారులు ఫీల్డ్ సర్వే చేసి పట్టా పాసు పుస్తకాలు కలిగి ఉన్న గుట్టలను రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని బీజేపీ నాయకుడు కొండి జితేందర్ రెడ్డి గురువారం గ్రామ సభలో డిమాండ్ చేశారు. ప్రజలకు అందుబాటులో అర్హులైన వారి జాబితా ఉండే విధంగా చూడాలని ఆయన అధికారులను కోరారు.



# వరంగల్ తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**– రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ**
**– నియోజకవర్గంలోని డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు**

**వరంగల్ సిటీ, జనవరి 23(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. గురువారం నియోజక వర్గ పరిధిలోని 22వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఏం ఏ )నిధులు రూ.2 కోట్ల 60 లక్షలతో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలతో చేపట్టనున్న సి సి రోడ్ లు, డ్రైనేజీ పనులకు 35వ డివిజన్ లోని ఏ సి నగర్ లో ప్యాకేజీ –7 లో భాగంగా స్మార్ట్ సిటీ నిధులు రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో ప్యాకేజీ –7 లో భాగంగా నిర్మించే సి సి రోడ్డు పనులను అదే డివిజన్ లో రూ. 30 లక్షల బల్దియా సాధారణ నిధులతో నిర్మించే అంతర్గత రహదారుల పనులను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పనులు కేటాయించి నిధులు మంజూరు చేయక పోవడం వల్ల కాంట్రాక్టర్లు వివిధ అభివృద్ధి పనులకు టెండర్లు వేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదని, ప్రజల అవసరాలు సమస్యలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం వస్తే పనులు చేపట్టే పరిస్థితి ఉండదని, ఇందుకోసం కాంట్రాక్టర్లను ఒప్పించి మెప్పించి శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామని ఈ పనులు జరిగితేనే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి నగర పర్యటనకు విచ్చేసిన క్రమంలో నగరానికి నిధుల వరాల జల్లులు ప్రకటించారని అట్టి పనులకు డిపిఆర్ లు తయారు చేసి ముందుకు వెల్లుతున్నామని, కార్పొరేషన్ లో నిధుల కొరత వల్ల బిల్లుల చెల్లింపులు జరగక కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు చేయడం లేదని గుర్తించి పెండింగ్ బిల్లుల చెల్లింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరానికి ప్రత్యేకంగా రూ.187 కోట్లను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఇక ముందు నుండి అభివృద్ధి పనులలో వేగం పెరుగుతుందని, ప్రస్తుతం శంకుస్థాపనలు నిర్వహిస్తున్న తరుణం



లో ఆయా కాలనీవాసులు కొన్ని కొత్త పనులకు విజ్ఞప్తులు చేస్తున్నారని ఎప్పటికప్పుడు వాటిని అధికారులు నమోదు చెసుకుంటున్నారని, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, తనతోపాటు మేయర్ కమిషనర్ లు కార్పొరేటర్ల యొక్క సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. మర్రి వెంకటయ్య కాలనీలో అభివృద్ధి పనులను శంకుస్థాపనల నేపథ్యంలో పరిసర ప్రాంతాలకు చెందిన ఐదు కాలనీలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు స్థానికంగా ఉన్న డ్రైన్ సమస్యను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే కమిషనర్ కు తెలియజేసి పరిష్కరించాలని కోరడం జరిగిందని అన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం లను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని, రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, ఈ ఈ శ్రీనివాస్, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ హరికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**హసన్ పర్తి,జనవరి–23(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ ఫీడర్ వినియోగదారులకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండ – కరీంనగర్ జాతీయ రహదారి పనుల కారణంగా విద్యుత్తు నిలిపి వేయడం జరుగుతుందని,వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీఇ అశోక్ తెలిపారు.

## అజంజాహి కార్మిక భవన్ పరిరక్షణకై

**– అఖిలపక్షం ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ**

**వరంగల్ సిటీ, జనవరి 23 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని అజం జాహీ కార్మిక భవన పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష సంతకాల సేకరణలో భాగంగా గురువారం లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా కార్మిక భవనం వివిధ అంశాల మీద కార్మికులకు నీడలా నిలిచింది, స్థానిక మంత్రి భర్త కొండ మురళి మరియు బడా వ్యాపారవేత్త కలిసి ఆ భవనాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ కు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన విషయం వరంగల్ ప్రజానీకానికి అందరికీ తెలిసిన విషయమే, అప్పుడు మా భారతీయ జనతా పార్టీతో సహా అఖిలపక్ష నేతలతో కలిసి ఆ పనులను నిలిపివేసి అది కార్మికులకు చెందే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించాము. అప్పుడు కొండా మురళి కి ఉన్న తెలివితో అది కమర్షియల్ కాంప్లెక్స్ అని నేను రాలేదు ఏదో ఓ సిటీలో జరుగుతున్న భూమి పూజకు వచ్చానని మాయ మాటలు చెప్పి నేనెప్పుడూ కార్మికులకు అండగా ఉండి నా సొంత డబ్బులతో మళ్లీ ఆ యొక్క కార్మిక భవనాన్ని నిర్మానిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెల దగ్గరికి వచ్చిన ఏ ఒక్క పని జరగకపోగా కోర్టు నుంచి స్టే తెచ్చుకునే విధంగా బడా వ్యాపారవేత్తకు సలహాలు సూచనలు ఇస్తున్నారు. కొండా మురళి మీరు చేసే ప్రతి కార్యక్రమాన్ని



వరంగల్ ప్రజానీకం చూస్తున్నది. ఆ యొక్క కార్మిక భవన స్థలం జోలికి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీకి వరంగల్ ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికీ తెలిసిందే, అదే గతి మీకు వస్తుంది తస్మాత్ జాగ్రత్త. మేము మా అఖిలపక్ష నేతలు, కార్మికులకు చెందే వరకు ఎంతటి యుద్ధాన్ని అయినా ఎదురించి నిలబడి కార్మిక కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునారెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, గడల కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, కార్మిక భవన పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువుల, భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్, కాశీబుగ్గ జెఏసి కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ, గుత్తికొండ రవి మరియు బిజెపి ముఖ్య నాయకులు కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## అర్హులకే సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**టేకుమట్ల జనవరి 23 ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ పథకాలు ఇప్పటికే అమలు చేశామని ఈరోజు జరిగే సభ ముఖ్య ఉద్దేశం రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు నిరుపేదలకు పారదర్శకంగా ప్రజలకు అందించి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సభలు ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాసారపు సదానందం గ్రామానికి సంబంధించిన వివిధ సమస్యలను పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పొలాలకు వెళ్లి రహదారికి పది లక్షల రూపాయలు గ్రామ పంచాయితీ భవనానికి 25 లక్షల రూపాయలు కలుకోట ఎస్సీ కాలనీ కొత్తపల్లి వాడలకు అదనపు విద్యుత్తు లైన్ల కోసం ఐదు లక్షల తొమ్మిది వేల రూపాయలు తక్షణ సహాయంగా సభాముఖంగా ప్రకటించారు అలాగే ప్రభుత్వ సీలింగ్ భూముల్లో సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తానని సభాముఖంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కటంకూరి రాం నరసింహారెడ్డి, మండలాధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,జిల్లా నాయకులు కత్తి సంపత్, దొంతుల శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి తిరుమల లచ్చిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, విహెచ్ఎల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, గ్రామశాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబెల్లి విజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుమరుగుల సంపత్ బీసీసెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్,మాజీ ఉపసర్పంచ్ పుప్పాల రాజు,మద్దెల కుమార్, పచ్చిక దిలీప్ రెడ్డి, నల్లబెల్లి మొండయ్య, దాసరపు మల్లేష్ నాగుల నరేందర్ గోపగాని సదయ్య, మండల నాయకులు చింతలపల్లి స్వామి రావు,కూర వెంకట్రాజిరెడ్డి,కోయడ చిరంజీవి,సొరుపాక సదానందం,యూత్ అధ్యక్షులు యాళ్ల నరేష్,కానిగంటి మహేందర్,యాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

**– కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు**

**మొగుళ్లపల్లి జనవరి 23 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు అన్నారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈనెల 26 నుంచి అమలయ్యే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు కూలీ భరోసాలాంటి వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించేందుకు చేపట్టిన గ్రామ సభలలో అర్హులైన నిరుపేద ప్రజలను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందించేలా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సైనికులు కృషి చేస్తున్నారన్నారు. ప్రజలను రెచ్చగొట్టి, రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు చూస్తున్నా బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం నేర్పేలా ప్రజలు సిద్ధం కావాలన్నారు. వివిధ సంక్షేమ పథకాలతో ప్రజల ఆశీస్సులను పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న వారికి తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

